# బొగ్గు గనుల్లో ముదురుతున్న సెగ

## కాంగ్రెస్‌కు కొత్త పొలిటికల్ గండం



**ప్రజా దీవెన, రామగుండం:** నేల గ ర్భంలో నల్లబంగారాన్ని వెలికి తీసే సింగరేణి కాలరీస్.. ఇప్పుడు అసంతృప్తి సెగలతో రగిలిపో తోం ది. కార్మిక సంఘాల గొడవలు, స మ్మెలు ఇక్కడ మామూలే కానీ.. ఎ ప్పుడూ తెరవెనుక ఉంటూ వ్యూ హాలు రచించే 'అధికారులు' రోడ్డె క్కడం ఇప్పుడు సింగరేణి చరిత్ర లోనే ఒక టర్నింగ్ పాయింట్‌గా మారుతోంది. ఆర్‌జీ రీజియన్ (రా మగుండం) సాక్షిగా బుధవారం జ రిగిన భారీ నిరసన.. కేవలం ఒక ఉ ద్యోగ పోరాటం మాత్రమే కాదు.. రాబోయే రోజుల్లో కోల్‌బెల్ట్ పాలి టిక్స్‌ను షేక్ చేయబోయే ఒక పెద్ద పొలిటికల్ సవాల్‌కు నాంది అనిపి స్తోంది.

### ఆఫీసర్లు రోడ్డెక్కితే, సీన్ మారినట్లే

సాధారణంగా ఏ ప్రభుత్వ సంస్థలో నైనా అధికారులు మేనేజ్‌మెంట్ కు, కార్మికులకు మధ్య వారధిలా ఉంటారు. కానీ, కోల్ మైన్స్ ఆఫీ స ర్స్ అసోసియేషన్ (జమీూా×) పి లుపుతో బుధవారం ఆర్‌జీ రీజి యన్‌లో సీన్ రివర్స్ అయింది. వందల సంఖ్యలో ఉన్నతాధికా రు లు విధులను పక్కనబెట్టి నిరసన గళం విప్పారు. సంస్థకు లాభాలు తేవడంలో రా త్రింబవళ్లు కష్టపడేది మేము. కానీ మా సమస్యల దగ్గరికి వచ్చేసరికి ఏళ్ల తరబడి ఫైళ్లు కదలవు. ఇలాం టి పరిస్థితి వస్తుందని అస్సలు అ నుకోలేదు" అంటూ ఆందోళనలో పాల్గొన్న అధికారులు తమ ఆవేద నను బయటపెట్టారు. అసలు డిమాండ్లు ఏంటి?,ఈ వి వాదానికి కారణాలేంటి? పైకి ఇది జీతాల గొడవలా కనిపించినా, దీని వెనుక దీర్ఘకాలిక సమస్యలు ఉ న్నాయి.

అధికారులు టేబుల్ మీద పెట్టిన ప్రధాన డిమాండ్లు ఇవేనంశీ టూ ఆందోళనకారులు చెబుతు న్నారు. పెండింగ్‌లో ఉన్న ఫర్ఫా ర్మె న్స్ రిలేటెడ్ పే (ూా)ని వెంటనే విడుదల చేయాలని, కోల్ ఇండి యా తరహా పే-స్కేల్, కేంద్ర ప్రభు త్వ పరిధిలోని కోల్ ఇండియాతో సమానంగా పే స్కేల్ అప్‌గ్రేడేషన్ ఉండాలని నిన్ను జీవితం ప్రమోషన్లు, బదిలీల్లో రాజకీయ సి ఫార్సులకు తావులేకుండా స్ప ష్ట మైన పాలసీ ఉండాలి. రాజకీయ జోక్యానికి బ్రేక్ సంస్థ అంతర్గత వ్య వహారాలు, లూప్ లైన్ బదిలీల్లో పొలిటికల్ లీడర్ల ఇన్‌వాల్వ్ మెం ట్‌ను అడ్డుకట్ట వేయాలని, కోల్ బె ల్ట్ పాలిటిక్స్: హస్తం పార్టీకి కొత్త తలనొప్పి, ఈ ఆందోళన కేవలం సింగరేణి యాజమాన్యానికే కాదు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాం గ్రెస్ ప్రభుత్వానికి కూడా పెద్ద పరీ క్షగా మారబోతోంది. ఎందుకంటే: గత అసెంబ్లీ ఎన్నికల్లో కోల్‌బెల్ట్ (సింగరేణి ప్రభావిత ప్రాంతాలు) పరిధిలోని మెజారిటీ స్థానాలను కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది కూడా.

ఇక్కడి గనుల్లో పనిచేసే ఉద్యోగు లు, కార్మికులు, వారి కుటుంబాలే ఇక్కడి ఎన్నికల ఫలితాలను డిసై డ్ చేసే 'కింగ్ మేకర్స్'. ఇప్పుడు అ ధికారుల అసంతృప్తి గనుక కార్మికు లకు కూడా పాకి, ఉద్యమం మరిం త ఉ ధృతమైతే.. ఆ ప్రభావం నేరు గా పాలక పక్షం ఓటు బ్యాంక్‌పై ప డే ప్రమాదం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

### ప్రభుత్వం ఏం చేయబోతోంది?

యాజమాన్యం, ప్రభుత్వం ఇప్పటి కైనా స్పందించి టాక్‌లు జరుపుతా యా? లేక ఈ సెగలు ఇలాగే కొన సాగి కోల్‌బెల్ట్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తాయా? అన్నది ఇప్పుడు సస్పెన్స్. ఒకటి మాత్రం నిజం-సింగరేణిలో ఎప్పు డూ లేని విధంగా అధికారుల నుం చి వస్తున్న ఈ తిరుగుబాటు.. రా బోయే రోజుల్లో పెద్ద పొలిటికల్ తు ఫానుకు సంకేతం అనడంలో ఎ లాంటి సందేహం లేదన్న వాదన వినిపిస్తుంది.




# భద్రాద్రి కొత్తగూడెంలో గుండెల్ని పిండేసే విషాదం

## వైద్యా ధికారుల నిర్లక్ష్యానికి బలైపోయిన తల్లిబిడ్డ

**ప్రజా దీవెన, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెంలో ఎంతో ఆ శ గా ఆ ఇల్లాలు 'అమ్మ' అనే పిలుపు కోసం ఎదురుచూసింది. ఆ కు టుంబం అంతా కొత్త ప్రాణం రాక కోసం వేయికళ్లతో నిరీక్షించింది. కా నీ, ప్రభుత్వ వైద్యరంగంలోని లొ సుగులు, కొందరు అధికారుల బా ధ్యతారాహిత్యం ఆనిరీక్షణను ని లువునా పూడ్చేసింది. పురిటి నొ ప్పులతో ఆసుపత్రి మెట్లెక్కిన ఓ యువతి, ఆమె గర్భాన పుట్టిన ప సికందు.. ఇద్దరూ వైద్యుల నిర్లక్ష్యా నికి సజీవ సాక్ష్యాలుగా మారి అ నంత లోకాలకు వెళ్లిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలు గుచూసిన ఈ దారుణ ఘటన స్థా నికంగా తీవ్ర కలకలం రేపుతోంది. గుండాల మండలం శంభూనిగూ డెం గ్రామానికి చెందిన వనజ (20) అనే గర్భిణికి పురిటి నొప్పులు రా వడంతో కుటుంబ సభ్యులు ఎంతో నమ్మకంతో గుండాల ప్రభుత్వ ఆ సుపత్రికి తరలించారు. కాన్పు స మయానికి ఆసుపత్రిలో ఉండాల్సి న డాక్టర్లు ఒక్కరంటే ఒక్కరు కూ డా అందుబాటులో లేరు.పరిస్థితి విషమిస్తుండటంతో అక్కడ ఉన్న నర్సే స్వయంగా కాన్పు చేయడా నికి సిద్ధపడింది. కానీ, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆ ప్రయత్నం కాస్తా వికటించింది.

### ఒకే రోజూ రెండు మరణాలు

కాన్పు అయిన వెంటనే శిశువు అ పస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. కంగారుపడిన సిబ్బంది ఇల్లెందు ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించే లోపే ఆ పసిప్రాణం గాల్లో కలిసిపోయిం ది. శిశువు అప్పటికే మృతి చెందిం దని వైద్యులు ధృవీకరించారు. ఇటు బిడ్డను కోల్పోయిన నొప్పితో పాటు, కాన్పు తర్వాత వనజకు తీవ్ర రక్తస్రావం (ఎవఎశీతీతీష్ణుస్త్రవ) మొదలైంది. పరిస్థితి చేదాటిపోవ డంతో ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ, అ క్కడ చికిత్స పొందుతూ వనజ కూడా ప్రాణాలు విడిచింది.

### బాధిత కుటుంబం ఆక్రందన

సకాలంలో వైద్యం అంది ఉంటే మా బిడ్డ, మనవరాలు మా కళ్ల ముందే ఉండేవారు. ఆసుపత్రిలో డాక్టర్లు లేకపోవడమే మా కుటుం బంలో తీరని శోకాన్ని నింపింది" అంటూ వనజ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. నిర్ల క్ష్యంగా వ్యవహరించిన అధికారు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### ప్రశ్నర్ధకంగా మారుతున్న గ్రామీణ వైద్యం

గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు.. ఇలా సిబ్బంది లే మితో, నిర్లక్ష్యంతో ప్రాణాలు తీసే యమపురులుగా మారుతుండటం ఆందోళనకరం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలం టే వ్యవస్థలో మార్పు ఎప్పుడు వ స్తుంది? బాధ్యులపై చర్యలు తీసు కునేది ఎవరు? అనే ప్రశ్నలు ఇ ప్పుడు మిగిలాయని చర్చ మాత్రం కొనసాగుతోంది.

# హైదరాబాద్ అల్వాల్‌లో విషాదం

## విద్యుత్ షాక్‌తో కూలీ దుర్మరణం

**ప్రజా దీవెన, అల్వాల్:** ఆ రోజూ ఎప్పటిలాగే తెల్లవారింది. రోజు వా రీ కూలీ దొరికితేనే కానీ ఇంట్లో పొ య్యి వెలగని పరిస్థితి ఆ కుటుం బానిది. నలుగురికి నీడను ఇచ్చే చెట్టు కొమ్మలను కత్తిరించడమే అ తడు చేసిన పని... కానీ అదే అత ని జీవితాన్ని శాశ్వతంగా చీకట్లోకి నెట్టేస్తుందని ఊహించలేదు. అ ల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంఈఎస్ కాలనీలో బుధవారం ఒక ఘోర విషాదం చోటుచేసుకుం ది. ఓ అపార్ట్‌మెంట్ ముందు దట్టం గా పెరిగిన చెట్టు కొమ్మలను నరికేం దుకు దినసరి కూలీ సూర్యనారా యణ (45) పనిలోకి దిగాడు. అ యితే దురదృష్టవశాత్తూ ఆ కొమ్మ లు పక్కనే ఉన్న హైవోల్టేజ్ విద్యు త్ తీగలకు తగిలాయి. క్షణాల వ్య వధిలో భారీ విద్యుత్ షాక్‌కు గురై న సూర్యనారాయణ అక్కడికక్క డే ప్రాణాలు కోల్పోయాడు.

### కన్నీరుమున్నీరవుతున్న కు టుంబం

కష్టపడితేనే ఇల్లు గడిచేది.. ఇప్పు డు ఆయన లేకపోతే మా పరిస్థితి ఏంటి?" అంటూ మృతుని కు టుం బ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి. సూర్యనారాయణ కేవలం ఒక దినసరి కూలీ మాత్రమే కాదు ఆరుగురు ఉన్న ఒక పెద్ద కు టుంబానికి ఏకైక ఆధారం. ఆయన మరణంతో భార్య, ముగ్గురు కు మారులు దిక్కుతోచని స్థితిలో ప డిపోయారు. కంటి ముందే తండ్రి శవమై పడి ఉండటాన్ని చూసి ఆ పిల్లలు ఏడుస్తున్న తీరు అక్కడి వారిని కన్నీళ్లు పెట్టించింది.

### ప్రాణాలు తీస్తున్న అజాగ్రత్త

ఈ ప్రమాదంపై స్థానికులు తీవ్ర ది గ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నివా స ప్రాంతాల్లో విద్యుత్ తీగలకు ఆ నుకుని ఉండే చెట్ల కొమ్మలను తొ లగించేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం, లేదా విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇ వ్వకపోవడం వల్లే ఇలాంటి ప్రాణాం తక ప్రమాదాలు జరుగుతున్నా యని వారు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఘటనా స్థలానికి చేరుకు న్న అల్వాల్ పోలీసులు కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఒక పే ద కార్మికుడి ప్రాణం అనంత వా యువుల్లో కలిసిపోవడంతో ఎంఈఎస్ కాలనీలో విషాద ఛాయలు అల ముకున్నాయి.ఇలాంటి ప్రమాదా లు పునరావృతం కాకుండా ఉండా లంటే నివాసాల వద్ద చెట్ల కొమ్మలు నరికేటప్పుడు ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మీరు భా విస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం

**ప్రజా దీవెన, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో బూర్గంపహాడ్ మండలంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎంఈఓ యదుసింహారాజు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని, విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 28 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని.. ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో వీటిని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఆధార్ నమోదు కేంద్రంలో డెమోగ్రఫిక్, బయోమెట్రిక్, మ్యాండటరీ బయోమెట్రిక్, న్యూ ఎన్‌రోల్‌మెంట్ (కొత్త ఆధార్) సేవలు అందుబాటులో ఉంటాయని, 5 ఏళ్లు, 15 ఏళ్లు దాటిన పిల్లలు, పెద్దలు వేలిముద్రల ద్వారా అప్‌డేట్ ఖచ్చితంగా చేసుకోవాలని సూచించారు.

# కోదాడ అభివృద్ధికి పద్మావతి జీవితం అంకితం



**ప్రజా దీవెన,కోదాడ:** కోదాడ నియోజకవర్గాల అభివృద్ధికి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి జీవితం అంకితం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, సర్పంచి మందుల నాగయ్యలు అన్నారు. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలోని తుమాటి వరప్రసాద్ రెడ్డి నివాసంలో స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కట్ చేసి జన్మదిన వేడుకలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కృషి పట్టుదల ఎనలేనిదని కొనియాడారు. రాబోయే రోజులలో మరెన్నో మంచి పదవులు ఆశించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తీర్చడంలో ఆమెకు లేరు సాటి అని కొనియాడారు. కోదాడ మండలాన్ని ప్రగతి పథంలో అభివృద్ధి చెందుతుంది అంటే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల నరసింహారెడ్డి, కుక్కడకు సైదులు, వంశీ, సోమపంగు శ్రీను, పులి పున్నయ్య, కరుణాకర్, గాంధీ, పులి బాబు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానాలు పొందాలి



**నాంపల్లి ప్రజా దీవెన :** విద్యతో విద్యార్థులు ఉన్నత స్థానాలు పొంది ప్రజలకు సేవలు అందించాలని నాంపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు ఆయన నాంపల్లిలో ఏర్పాటుచేసి సమావేశంలో నాంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన కామిశెట్టి దివ్యశ్రీ 2024-25 సంవత్సరంలో ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ జిల్లా టాపర్ గా అత్యధిక మార్కులు సాధించి ప్రస్తుతం యుపిఎస్సి ప్రిపేర్ అవుతున్న దృష్ట్యా ప్రోత్సాహకరంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందించిన 25వేల రూపాయల చెక్కును విద్యార్థికి అందించారు అనంత ఆయన మాట్లాడుతూ మండల విద్యార్థులకు నిరంతర సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత రెండు సంవత్సరాలు విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్నారని విద్యార్థులకు ప్రోత్సాహంగా విద్యలో వెనకబాటుతలను రాకుండా ఉండాలని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తున్నారనీ గుర్తు చేశారు మండల మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చెందిందని మహిళలు ప్రశాంత జీవనం గడు పుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏ రెడ్ల రఘుపతి రెడ్డి పెద్దిరెడ్డి రాజు ఎనాంపల్లి పట్టణ ఉ ప సర్పంచ్ నిర్మల వెంకటయ్య గౌడ్ నాయకులు సుధాకర్ రెడ్డి రఘుపతి రెడ్డి మండల యాదవ సంఘం అధ్యక్షులు ఏడుకొండలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 2వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కామ్ సాధ్యమా

## హరీష్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ. 2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ. 2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటారుని మంత్రి పొన్నం ప్రశ్నించారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే సర్ పక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలో దారుణం

## నర్స్ కాన్పు చేయడంతో తల్లీబిడ్డా మృతి

**ప్రజా దీవెన, భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం జరిగింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఓ నర్సు కాన్పు చేసింది. కానీ ప్రసవం అనంతరం తల్లీబిడ్డ మృతిచెందారు. వివరాల్లోకి వెళ్తే.. గుండాల మండలం శంభునిగూడెం గ్రామానికి చెందిన గర్భిణి వనజ (20)కు పురిటినొప్పులు రావడంతో గుండాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆ సమయంలో ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేరు. దీంతో అక్కడ ఉన్న నర్స్ సాధారణ ప్రసవం చేసింది. కానీ కాన్పు తర్వాత శిశువు అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నవజాత శిశువును పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లుగా తెలిపారు. మరోవైపు కాన్పు అనంతరం తల్లికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స పొందుతూ ఆమె కూడా మరణించింది. ఈ ఘటనపై బాధిత కుటుంబం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమ కుమార్తె, మనమడు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

## రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం : రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**ప్రజా దీవెన, కరీంనగర్ :** ఈనెల 21న నిర్వహించే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపించి ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చన్నారు. రవాణా కోసం విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. బుధవారం మంత్రులు లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ మానకొండూరు మండలం తిమ్మాపూర్ నుంచి కరీంనగర్ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీలో ఉద్యోగాల సంఖ్య పెంచామని, ఆర్టీసీ కార్మికులకు అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఆర్థికంగా మహిళలను బలోపేతం చేసేందుకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశామని గుర్తు చేశారు. ఆర్టీసీలో మరిన్ని సేవలను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈనెల 21న జరిగే నీట్ పరీక్షలకు ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు.

